
# మధ్యతరగతి మనస్తత్వం

- లక్ష్మీకుమార్



"ఈరోజు సెలవు పెడితే బావుండునే" అంది శ్యామల ఆఫీస్‌కి వెళ్ళబోయేముందు కూతురితో.

"సెలవా? ఎందుకమ్మా?" ఎందుకో సూచనప్రాయంగా తెలుసు ఆమెకి. "సాయంత్రం వాళ్ళు వస్తున్నారుకదా. రోజంతా ఆఫీసులో పని చేసి ఎండన పడి అలసిపోయి వస్తావు. అప్పటికే వాళ్ళు వచ్చి వున్నారంటే మొహం కడుక్కుని చీర మార్చుకునే టైము ఉండదు. అందుకని సెలవు పెట్టి ఇంట్లో వుంటే..." ఆమెని పూర్తిగా మాట్లాడనివ్వలేదు.

"ఆ...సెలవు పెట్టి ఇంట్లో వుండి హాయిగా తిని ఆద మరచి నిద్రపోయి ఒక్కరోజు రెస్టు తీసుకుంటే నా రూపురేఖలేమైనా మారిపోతాయా? వాళ్ళకి నచ్చవలసింది మనం ఇచ్చే కట్నకానుకలుగానీ నా మొహంకాదు. ఎవరో ఒకరు వచ్చే ప్రతిసారీ సెలవు పెడితే నెలలో సగం సెలవులే అవుతాయి" అంది ఆమని.

"ఇదిగో ఇలా కొట్టి పారేస్తావనే నీతో ఏం మాట్లాడాలన్నా ఇబ్బందిగా వుంటుంది. పెద్దదాన్ని ఎందుకు చెబుతున్నానో అని అనుకోవు. అన్నీ నీ ఇష్ట ప్రకారం జరగాలంటావు?" అంది శ్యామల.

"నీ మాట కాదంటున్నాను అనుకోకు. పోనీ ఒక పూట పనిచేసి మధ్యాహ్నం వచ్చేస్తాలే. వాళ్ళు వచ్చేది సాయంత్రం కదా!"

"సరే అలాగైనా చేయి. మధ్యాహ్నం వస్తూ ఒక అరడజను జాకెట్టు బట్టలు తీసుకురా. వచ్చే వాళ్ళల్లో ఎంతమంది ఆడవాళ్ళు వుంటారో! బొట్టు పెట్టి తాంబూలం ఇవ్వాలికదా!" అంది శ్యామల.

"ఈవేళ పెళ్లిచూపులేగానీ తాంబూలాలు కాదుకదా!"

## లెఫ్ట్ హాండర్స్ డే!

అందరూ కుడిచేత్తో రాసేవారే అయినా ఎక్కడో ఓసారి ఎడమ చేతి(వ్రాత వాళ్ళని చూస్తూంటాం. లెఫ్ట్‌హ్యాండ్ రైటర్స్ చాలా తక్కువే. కాకపోతే లండన్‌లో వారి సంఖ్య కాస్త ఎక్కువ. వాలంటేన్స్ డే, పేరెంట్స్ డే, టీచర్స్ డే ఉన్నట్టే లెఫ్ట్ హాండర్స్ డే కూడా ఉందండీ! లండన్‌లో ఇటీవల జరుపుకున్న విశేషమేమిటంటే సిజర్స్, పెన్నులు, కత్తులు లాంటివి కేవలం రైట్‌హాండర్స్ కోసమే చేశా మంటున్నారు వీళ్ళంతా. ఎడమచేతి వాటంగల ప్రముఖులు ఎందరో ఉన్నారని మనందరికీ తెలి సిందే. బ్రిటీష్‌లో 15 శాతం ఉండగా, వైవాలో 12 శాతం, అరబ్ దేశాలలో 7 శాతం వున్నారట. ఏది ఏమైనా తమ కోసం కూడా సిజర్స్, పెన్స్ లాంటివి తయారు చేయాలని వక్కాణించారట. అన్నట్టు ఎవరైనా ప్రయత్నించినా తమలా రాయలేరని వీరు బల్ల గుద్ది మరీ చెప్తున్నారు. నిజమేకదూ!

## వింత వ్యాధి

ఉగాండా ప్రజలకి ఏటా ఓ వింత వ్యాధి సోకు తోంది. నదుల పక్కనే జీవించే వారికి రివర్ బ్లైండ్ నెస్ అనే వ్యాధి వస్తోందిట. టీకాలు వేసినా పని చేయడం లేదుట. ఈ వ్యాధి సోకితే జీవితాంతం వీరిని ఆ వ్యాధి వదలదు. వెంటాడుతూనే వుంటుంది. నల్లఈగల ద్వారా వ్యాపించే ఈ వ్యాధి వల్ల కళ్ళు మసకబారడం, చర్మంపై తెల్లగా మచ్చలు రావడం, వికృతంగా మారడంలాంటివి జరుగుతు న్నాయి. ఆధునిక వైద్యం వీరిని రక్షించలేకపోతోం దిట. ఈ వ్యాధి వచ్చినవారు తమ పనులు తాము చేసుకోలేకపోతున్నారు. చర్మం పాడవుతుంది. ఏ పనికీ వెళ్ళలేరు. మంచాన పడి చనిపోతారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి మందులు సరఫరా చేసినా నల్లఈగల బారి నుండి రక్షణ లేకుండా పోతోందిట. పాపం కదూ!

- ప్రియ

"తాంబూలాలు కాదు నేననేది ముత్తయిదువులు ఇంటికి వస్తే ఒట్టి బొట్టు పెట్టి ఎలా ఊరుకుంటాం చెప్పు!"

"అంటే ఫలహారాల ఖర్చుతోపాటు ఇదో ఖర్చు దండగన్నమాట!"

"అలాగనుకుంటే మర్యాదస్థులమనే పేరు ఎలా వస్తుందే! నీకేం తెలియదుగానీ చెప్పినట్లు విను" అంది శ్యామల.

"సరేలే. కాదంటే నీ మాట వినడంలేదని మళ్ళీ మొద లుపెడతావు" అనుకుంటూ ఆఫీసుకు వెళ్ళిపోయింది ఆమని.

ఇంటి పనులు చేసుకుంటూనే తనకి తెలిసిన దేవు ళ్ళందరికీ పేరుపేరునా మొక్కుకుంటోంది శ్యామల అమ్మాయికి ఈ సంబంధమైనా కుదిరేలా చేయమని.

తెలిసినవాళ్ళద్వారా, పెళ్ళిళ్ళ పేరయ్య ద్వారా, మధ్యవర్తులద్వారా ఇంతకుముందు ఎన్నో సంబం ధాలు వచ్చినా పెళ్లిచూపులకు మించి ఒక్క అడుగు ముందుకు వేసి పెళ్లిమాటల వరకూ వెళ్ళలేదు. దానికి కారణం ఒక్కటే.. కట్నం ఎక్కువ ఇవ్వలేరని వాళ్ళకి తెలియగానే జాతకాలు కలవలేదనో, అమ్మాయి నచ్చ లేదనో కబురు వచ్చేది. ఈ సంబంధం కూడా అలా తప్పిపోయేదే అని ఆమని అనుకుంటే కళ్యాణం వచ్చినా, కక్కొచ్చినా ఆగదని శ్యామల నమ్మకం.

***

సత్యంగారిది అతి మామూలు కుటుంబం. అడిగిన వారికి లేదనలేని అతని మంచితనంవల్ల కొంత, ఆద రించి అన్నం పెట్టడమే ఇల్లాలి లక్షణం అనుకునే శ్యామల అమాయకపుతనంవల్ల కొంత ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. అతని తరువాతో, ఆవిడ తరువాతో ఒక్కొక్కప్పుడు ఇద్దరి తరపు బంధువులో ఎప్పుడూ ఇంట్లో తిని కూర్చోవడానికి తిష్ఠ వేసుకునే వారు. బంధువుల రాకపోకలతో పెళ్ళివారి ఇల్లులా కళ కళ లాడకపోతే అదేం ఇల్లు అనుకునే దంపతులు ఆ రోజు అవుతున్న ఖర్చు గురించిగానీ రేపటి తమ పిల్లల భవిష్యత్తు గురించిగానీ ఆలోచించేవారుకాదు.

కాలం గడుస్తూ పిల్లలు పెద్దవాళ్ళు అవుతూ అమ్మాయి పెళ్లి, అబ్బాయి చదువు ఆ దంపతులను కాస్త భయపెట్టినా ఇంత మంచి బలగం వున్న మనకి ఇవో సమస్యలా అను కునేవారు. అంతవ రకూ సుష్టుగా తిని అభిమానాలు కురిపిం చిన ఆత్మీయులంతా ఒక్కొక్కరు దూరం జరగడం మొదలుపె ట్టగా కథ కార్యాల ప్పుడు నలుగురూ కలసినా మునుపటిలా తమ ఇంట్లో నెలల కొద్దీ ఉండమనడంలే దని వారికి ఈ కుటుంబంపట్ల నిరసనేగాని పెద్దగా లేదు. దగ్గరి బంధువులమని చెప్పుకునేవారు కూడా అబ్బాయికి ఉద్యోగం వేయించమనో, అమ్మాయి పెళ్లికి సాయం చేయమనో అడుగుతారనే భయంతో మొహం చాటు చేసుకుంటున్నారు.

ఆఫీసులో కూచున్నా పని చేయలేకపోతోంది ఆమని. అలా అని రాబోయే పెళ్లికొడుకుని ఊహించు కుంటూ కలల్లో తేలిపోవడం లేదామె. ఇప్పటికి ఎంతో మంది వచ్చి చూసినా ఒక్కటీ కుదరడంలేదంటే తనేమీ అనాకారి కాదు, కొంతమంది కట్నం అంటారు, కొంద రేమో అబ్బాయి ఉద్యోగానికి డిపాజిట్ అంటారు, కొందరేమో అబ్బాయి బిజినెస్ చేస్తాడు, దానికి కావా ల్సిన పెట్టుబడి అంటారు. ఎవరు ఏ పేరుతో అడిగినా అది ఇవ్వగలిగే స్థితి తమకి లేదు. పోనీ తన మావాడ తనని ఉండనిస్తారా అంటే అదీలేదు. ప్రతిమారూ ఎవరో ఒకరు రావడం, దానికోసం తక్కువగా చూద్దా మన్నా వంద రెండొందల ఖర్చు. అది సర్దుకోవడానికి కొత్త అప్పు. అనవసరంగా ఎందుకు దండగ అంటే అమ్మ వినదు. అది కనీసపు మర్యాద అంటుంది. ఆలో చిస్తూ మధ్యాహ్నం ఇంటికెళ్లడానికి పర్మిషన్ అడు గుతూ లెటర్ రాసి లేచింది ఆమని.

***

ఎంతసేపు నిలబడినా బస్సు వస్తున్న జాడ కనబడ లేదు ఆమెకి. లంచ్ టైమ్. రిక్షాలు కూడా లేవు. అమ్మ అన్నట్లు ఎండలో నిలబడి నీరసం వచ్చేలా వుంది. వచ్చినవాళ్ళు వెనక్కి తిరిగి చూడకుండా పారిపోతా రేమో! తన ఆలోచనకి తనకే నవ్వు వచ్చింది. వాళ్లకి తను నచ్చుతుందనే ఆశ తనకీ ఉందా అనుకుని వాచీ చూస్తూ నిలబడింది.

అటుగా వస్తున్న ఆటో ఆమె ముందు ఆగింది.

"రండి ఇంటి దగ్గర దింపేస్తాను" అన్నాడు డ్రైవర్ తల బైటపెట్టి.

"అబ్బే వద్దు. వద్దులెండి" అంది ఏమనాలో తెలి యక. అతనెవరో తెలియదు. తను ఇంటికెళ్ళాలని నిల బడినట్టు అతనికి ఎలా తెలుసో అంతా అయోమ యంగా అనిపించిందామెకి.

అది గ్రహించినట్లు అతనే మళ్ళీ మాట్లాడాడు.

"మీరు నాకు తెలుసు. నేనుండేది మీ వీధి చివరి ఇంట్లో. స్కూటర్‌పైనో, కార్లోనో మిమ్మల్ని దిగబెడతాన నడంలేదు మీకెందుకండి శ్రమ అని మీరు రొటీన్‌గా అనడానికి. ఇది నా జీవన వృత్తి. ఇంటికెళుతూ మిమ్మల్ని చూసాను కనుక ఆటోలో దింపుతానని అడి గాను. దిగిన తరువాత డబ్బులివ్వండి తీసుకుంటాను. అది మీకిష్టంలేకపోతే సరే నేను వెడుతున్నాను" అని ఆటో స్టార్ట్ చేసాడు.

"ఒక్క నిముషం నేను వస్తున్నాను" అని అతని ఆటో ఎక్కింది. ఇంటి దగ్గర దిగి థాంక్స్ చెప్పి ఊరుకో కుండా పర్సు తెరిచి డబ్బులు తీసి ఇచ్చింది. అతను మాట్లాడకుండా తీసుకున్నాడు.

అనుకున్న సమయానికి పెళ్లివారు వచ్చారు. లాంఛ



నప్రాయంగా పెళ్లిచూపులు అయ్యాయి. కట్నకాను కలు ఏమీ అక్కరలేదని, అమ్మాయి తనకి నచ్చిందని పెళ్లికొడుకు చెప్పడంతో శ్యామల ఆనందానికి అంతు లేదు. ఆమనికి అంతా ఆశ్చర్యంగా అనిపించింది. సత్యంగారు మాత్రం ఆలోచించుకుని కబురు చేస్తా మని చెప్పి వారిని పంపించేసారు. వాళ్ళు వెళ్లాక శ్యామల భర్తపై అంతెత్తున ఎగిరింది. అన్నీ కుదిరాయ నుకుంటే ముహూర్తాలు పెట్టించకుండా ఇదేమిటి!

"నీకేం తెలీదు. అబ్బాయి బావున్నాడు. ఓ మోస్తరు ఉద్యోగం వుంది. అయినా కట్నం అక్కరలేదంటున్నా రంటే ఎందుకో? ఏమిటో తెలుసుకోవద్దూ? వెంటనే సరే అని మాట ఎలా ఇచ్చేస్తాం?"

"చాలా గొప్పగా చెప్తారేంటి. కట్నం వద్దు అనగానే అబ్బాయికేదో లోపం వుంది అని అనేయడమేనా?" గయ్యిమంది శ్యామల.

"లోపం అని నేనన్నానా? కట్నం వద్దు అన్నారంటే అమని నెల జీతానికి ఆశపడేకదా!"

"పెళ్లయిన తరువాత దాని సంపాదన వాళ్ళదేక దండీ"

"అదే నేను చెబుతున్నది. కట్నం ఇచ్చి పెళ్లి చేస్తే అమ్మాయి జీతం దాని ఇష్టం వచ్చినట్టు అది వాడుకో గలుగుతుంది. కట్నం లేని పెళ్లంటే అది వాళ్ళకి లొంగి భయపడుతూ ఉండాలి. దానికి స్వతంత్రం ఎక్కడ వుంటుంది? అమ్మాయిని ఇస్తున్నప్పుడు అన్నీ ఆలో చించాలి."

"అంటే ఈ సంబంధం వదులుకుంటున్నట్టేనా?" శ్యామల అడిగేదే ఆమని మనసులో అనుకుంది.

"ఏకెందుకు. నువ్వలా చూస్తూ ఉండు శ్యామలా! అమ్మాయికి ఇంతకంటే మంచి సంబంధమే కుదురు తుందేమో ఎవరికి తెలుసు?"

"ఏమిటో ఈ మనిషి వితండవాదం నాకేం అర్థం కాదు" అనుకుంటూ ఇంటి పనులలో పడింది శ్యామల.

కుర్చీలో వెనక్కివాలి కళ్ళు మూసుకుని ఆలోచనల్లో మునిగిన ఆయన మనసులో అలజడి అతనికి మాత్రమే తెలుసు.

"అమ్మాయి పెళ్ళయి అందరి ఆడపిల్లల్లా తన సంసారంలో తను సుఖపడుతూ ఉంటే చూసి సంతో షించాలని ఏ తండ్రికి మాత్రం ఉండదు. తన పరిస్థితి అందుకు వ్యతిరేకం. ఆమె పెళ్ళయి వెళ్లిపోతే మరుసటి నెల మంచి ఒక్క తన జీతంతో ఇల్లు గడవాలి. ఆమె జీతం, తన జీతం కలిపి తనే ఏ నెలా అప్పులేకుండా, కిరాణా కొట్లో బాకీ పెట్టకుండా గడవడంలేదు. వంశాం కురం అని వరుసగా నలుగురు ఆడపిల్లలు, ఆఖర్న పుట్టిన పుత్రుడింకా చదువు పూర్తి చేయలేదు. పెద్దపిల్ల లిద్దరి పెళ్లిళ్లకి చేసిన అప్పు వడ్డీలు ఇప్పటికీ కడు తున్నా అసలెప్పటికి తీరుతుందో తెలీదు. పురుళ్ళు, పుణ్యాలు, పండుగలూ, పబ్బాలు అన్నిటికీ అల్లుళ్లతో సహా అందరూ ఎవరికీ మర్యాదలకి మాత్రం లోటు రాకూడదు. ఈ పరిస్థితిలో అమ్మాయి పెళ్లి అంటే తన ఒక చెయ్యి నరుక్కున్నట్లే. ఒంటి చేత్తో ఈ సంసారం ఈదడం తనవల్లకాదు. అమ్మాయికి పెళ్లి చెయ్యరా అనే ఇరుగుపొరుగు మాటలను భరించలేక అప్పుడ ప్పుడు ఈ పెళ్లిచూపుల తతంగం జరపక తప్పదు. తన సంపాదనకు ఆశపడి తండ్రి తనకి పెళ్లి చేయడం లేదని ఆమని మనసులో అనుకున్నా తనామె వంక చూడలేదు. అమ్మాయి పెళ్లయినా ఆమె సంపాదన తమకే చెందాలంటే అంతకంటే స్వార్థం మరోటి ఉండదు. ఈ సమస్య చక్రంలా మొదలైన చోటకే వచ్చి కలుస్తుంది తప్ప పరిష్కారం దొరకదు. అందుకే శ్యామల దేవుడిపై భారం వేస్తే తను కాలంపై దానిని వేసి సమాధానం కోసం ఎదురుచూడడం తప్ప ఏమీ చేయలేకపోతున్నాడు.

***

"బస్సుకోసం వెయిట్ చేస్తున్నారా?" ఆటో డ్రైవర్ ప్రశ్న వినిపించింది.

"బస్‌స్టాప్‌లో బస్సుకోసం కాక ఎడ్లబండికోసం చూస్తారా?" విసురుగా అంది ఆమని. ఆ రోజు ఆఫీ సులో పని ఎక్కువగా ఉండి అసలే ఆలస్యమైంది.

"సారీ మీకు కోపం వచ్చిందనుకుంటాను. మీతో కొంచెం మాట్లాడాలి. ఆటో ఎక్కండి" అన్నాడతను.

"నాతో ఏం మాట్లాడాలి? మనకంత పరిచయం కూడా లేదు" అంది.

"పరిచయంలేదు సరే అవసరం వుంది. అదే నాకు మీతో మాట్లాడాల్సిన అవసరం వుండి అడుగుతు న్నాను. పోనీ ఆటోలో రానంటే అలా నడుస్తూ మాట్లా డుకుందాం" అన్నాడు ఆటోలోంచి దిగి.

"పదండి ఆటోలోనే వెళదాం" అంది ఆమని ఆటో ఎక్కి కూర్చుని.

ఆటో స్టార్ట్ చేసి పోనిస్తూ అతనే మొదలుపెట్టాడు.


"మీకు మొన్ననే చెప్పాను. నేనుండేది మీ వీధిలోనే. మీరు నాకు తెలుసునని మీకు గుర్తుండే వుంటుంది."

"అది చెప్పడానికి ఆటోలో ఎక్కాలా?" అంది చిరా కుగా.

"నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. నా చదువు ఏదైతే ఏం... దానితో నా కుటుంబాన్ని పోషించుకునే ఆదాయం సంపాదించలేకపోయాను. జీవనోపాధి కోసం దీన్ని ఆశ్రయించాను. లోన్‌దే అనుకోండి. కొద్ది రోజుల్లో లోన్ తీర్చేస్తే ఆటో నా స్వంతమవుతుంది. నామీద ఆధారపడ్డ వాళ్ళని వాళ్ళ బాధ్య తలని సక్రమంగా నిర్వర్తించగలననే నమ్మకం నాకుంది. ఇదంతా మీకెందుకు చెబుతున్నానంటే మీరు రోజూ ఆఫీస్‌కి బస్సులో వెళ్లి వస్తూ ఉంటారు. మీతో పాటు పని చేసేవారు ఎవరైనా ఆఫీసుకి

## బేక్ టు ది పెవిలియన్

క్రికెట్ ఆటగాడు మహ్మద్ అజహ




రుద్దీన్ భార్య సంగీతా బిజ్‌లానీ మళ్లీ పెవిలియన్‌కి చేరుకుంది. మ్యాచ్ ఫిక్సింగ్ తరువాత పెవిలియన్ దారి పట్టిన భర్తకి భిన్నంగా ఆమె ఓ స్టేజ్ డ్రామా నిర్మాణం కోసం సన్నాహాలు చేస్తోంది. అమర్-అక్బర్-ఆంథోని పేరుతో ఈ డ్రామాని నిర్మి స్తోంది. పూజా చావ్లా, రితూ కంబో, ఫర్దాన్‌ఖాన్ తదితరులు ఈ స్టేజ్ డ్రామాలో నటిస్తున్నారు.

## లక్కీ తార

బిపాసాబసు ఇప్పుడు లక్కీతారగా అందరినోటా నానుతోంది. ఈమె పేరులో ఎంతో అదృష్టం ఉందం టున్నాడు ప్రముఖ సినీ జ్యోతిష్యుడు సంజయ్ జుమానీ. ఆయనన్నట్టుగా జరిగితే బిపాసా ముందు ముందు బిజీగా మారిపోతుంది. ఆమె జాతకచ క్రంలో ఎన్నో కొత్త మార్పులు కన్పిస్తున్నాయి.

-రాజా





## విజయరహస్యం

''మీ సినిమా శతదినోత్సవం దాటి రజతోత్సవం వైపు పరుగులు తీస్తోంది. ఈ ఘనవిజయానికి కారణం?'' నిర్మాతను అడిగాడో సినిమా విలేకరి.

దానికా నిర్మాత చిద్విలాసంగా ఇలా బదులిచ్చాడు.

''ఏముందీ.. కథని ఓ ఆటోడ్రైవర్‌తో రాయించా... అంతే!''

## అప్పట్నుంచి

''ఆ అప్పారావ్ కోసం వెతికి వెతికి వేసారి పోతున్నాను గురూ'' అన్నాడు సంపత్.

''ఎప్పట్నుంచి?'' అడిగాడు సందీప్.

''వాడికి నేను వంద రూపాయలు అప్పిచ్చినప్పట్నుంచి'' చెప్పాడు సంపత్.

## తన్మయం

''ఈ ఉత్తరాన్ని ఎన్నిసార్లు చదివినా తనివి తీరడంలేదోయ్'' తన్మయంగా అన్నాడు తిమ్మారావ్.

''ఎవరు రాశారు? ఏముంది అందులో?'' అడిగాడు చిన్నారావ్.

''పుట్టింటి నుంచి మా ఆవిడ రాసింది ఇంకో పదిరోజులు అక్కడే ఉంటానని'' చెప్పాడు తిమ్మారావ్.

## తృప్తి

''చాన్నాళ్ళ తరువాత ఇవ్వాళ తృప్తిగా భోంచేశానోయ్''

''అంటే ఇవ్వాళ మీ ఆవిడ వంట అంత రుచిగా చేసిందా?''

''ఆహా... చాన్నాళ్ళ తరువాత ఇవ్వాళే తను పుట్టింటికెళ్లింది.''

- **భానుకిరణ్** (సీతాఫల్‌మండి)

దిగబెట్టడం, మళ్ళీ ఇంటికి చేర్చడానికి నెలసరి పేమెంట్‌కి నా ఆటోలో వస్తారేమోనని అడుగుదామని. అలా అయితే నాకు ఆదాయం పెరుగుతుంది. మీకు బస్సు కోసం వెయిట్ చేయాల్సిన ఇబ్బంది ఉండదు. స్కూల్ పిల్లలని దింపుతున్నాను. అలాగే కొంతమంది ఆఫీసు ఉద్యోగస్తులు కూడా కుదిరితే ప్రతినెలా నికరంగా కొంత చేతికందుతుంది. నా లోన్ తొందరగా తీరే అవకాశం వుంది...'' ఆగిపోయాడు.

''మీ ఆలోచన బాగానే వుందిగానీ రోజూ ఆటోలో తిరిగే స్థోమత నాకు లేదండి. మీరింకెవరినైనా అడిగి చూడండి'' అంది ఆమని.

''ఫర్వాలేదండీ. మీరు బస్సు చార్జీలే ఇవ్వండి చాలు'' అన్నాడతను.

''అదేంటి?''

''రోజూ ఇంటి నుంచి మెయిన్ జంక్షన్‌వరకూ ఖాళీగానే వెళతాను. ఉన్న రోజు ఒకరిద్దరు పాసింజర్స్ ఉంటారు. లేని రోజులేదు. ఇకపైన ముందు మిమ్మల్ని పికప్ చేసుకున్నాకే మీతోపాటు ఈ ఏరియానుంచి వెళ్లేవాళ్ళు ఎవరైనా వుంటే మంచిదే. మీ ఆఫీస్ దగ్గర మిమ్మల్ని డ్రాప్ చేసి నా పని చేసుకుంటాను. మళ్ళీ సాయంత్రం ఐదుగంటలకే మీ ఆఫీస్ ముందు వుంటాను. మీకు తెలిసిన వారికి ఎవరికి అవసరమున్నా నా ఆటో రికమెండ్ చేయండి'' అంటూ ఆఫీస్ ముందు ఆపాడు. ''థాంక్సండీ'' అంది ఆమని.

''ఎందుకండీ. నేనేం ఊరికే మిమ్మల్ని తీసుకురాలేదు కదా. ఇంకా ఇద్దరు నా ఆటోలో వచ్చేలా చూడండి. నేనే మీకు థాంక్స్ చెప్పుకుంటాను. డబ్బులు మాత్రం నెల తిరిగేసరికి తీసుకుంటాలెండి. సాయంత్రం ఇక్కడే వెయిట్ చేస్తాను'' అని వెళ్లిపోయాడు. అతను వెళ్లిపోయాక అనుకుంది ఆమని కనీసం పేరైనా అడగలేదు అని. అలా మొదలైన ప్రయాణం స్నేహంగా మారింది.

★★★

ఆమని రోజూ ఆటోలో రావడం తల్లికి నచ్చలేదు. మన తిండి మనం తిన్నా సమాజానికి జడవాలి అనుకునే మనస్తత్వం ఆమెది.

''రోజూ ఆటోలో వెళ్లి రావడమేమిటి? సంపాదనలో సగం ఆటోకే ఇస్తావా? అసలే అంతంతమాత్రంగా ఉన్నాం. ఇలా తగలేస్తే ఎలా?'' ఆ రోజు ఆమని ఇంట్లోకి వస్తూనే ఆమెని నిలదీసింది శ్యామల.

''రోజూ ఆటోలో తిరిగినా అతనికి బస్సు చార్జీలే ఇస్తున్నానమ్మా!''

''బస్సు చార్జీలే ఇస్తున్నావా? దానికి అతనెలా ఒప్పుకుంటున్నాడే?''

''నువ్వుండు శ్యామలా అమ్మాయిని వెళ్లని. ఇప్పుడే వచ్చినదాన్ని ప్రశ్నలతో విసిగించకు'' అంటూ సత్యంగారు లేవడంతో ఆమని అక్కడనుండి వెళ్లిపోయింది. శ్యామలకి తను అతని ఆటోలో వెళ్లడం అభ్యంతరం కాదని అర్థమైంది ఆమెకి.

''దాన్నేదో కాస్త అదుపులో పెడదామని అనుకోకపోగా అలా వదిలేస్తారేమిటి?'' అందావిడ.

''అదుపులో పెట్టడానికి అదేమైనా చిన్నపిల్ల అనుకున్నావా?''

''చిన్నపిల్ల కాదని ఒప్పుకుంటున్నారుగా. మరి ఆ తిరుగుళ్ళేమిటి? పోనీ ఆటో చార్జీ ఇస్తోందా అంటే బస్సు చార్జీకే తనని ఇంటి దగ్గర దింపుతున్నాడని చెబుతోందికదా. ఆ తరువాత ఎటుపోయి ఎటువచ్చినా అందరిముందు ఎంత తలవంపు?''

''అనవసరంగా ఆందోళన పడకు శ్యామలా! ఆ అబ్బాయి గురించి నాకు తెలుసు. ఒకసారి అతని ఆటోలో వస్తూ మాటల్లో పెట్టి అన్ని వివరాలు అడిగాను. చదువుకున్నవాడు. ఉద్యోగంకోసం చూస్తూ ఊరికే కూచోకుండా ఆటో నడుపుకుని ఇంట్లోవాళ్ళని పోషించుకుంటున్నాడు,. మనవాళ్ళే. మెళ్ళో జంధ్యం ఉంది. అది చూసే అడిగాను బ్రాహ్మడివా అని. అవునన్నాడు. తరచి తరచి అడిగితే బాగుండదనిగానీ బీరకాయ పీచు సంబంధమేదో కలిసే వుంటుంది మనకి వాళ్ళకీనూ...''

అతన్ని మధ్యలోనే వారిస్తూ ఆవిడ అంది.

''మరయితే ఆలస్యం ఎందుకు? మన సంబంధం ఇష్టమేనేమో కనుక్కోకపోయారా? అబ్బాయి లక్షణంగా ఉన్నాడు. ఈ ముహూర్తాల్లోనైనా దానికి మూడుముళ్ళు పడితే మనకి నిశ్చింతకదా!''

''ఆ.. అలా వెళ్లి అడిగితే కట్నం ఎంతివ్వగలరో చెప్పమంటాడు?''

''అందుకని సంబంధం వదులుకుంటామా? రేపా అబ్బాయికి మరే చుట్టరికమైనా కుదిరి మరో పిల్ల నచ్చితేనో?''

''లక్షణంగా చేసుకోమను. మనదేం పోయింది. లోకం గొడ్డుపోయిందా. సంబంధాలు వెతుకుదాం. మనకు రాసి పెట్టి వున్నదే మనకి దొరుకుతుంది. అంతే!''

''మీ వాదనేమిటో నాకస్సలు అర్థంకాదు. ఈ కాలం పిల్లలు ఏ అనర్థం జరుగుతుందోననే భయమైనా లేకుండా అంత నిబ్బరంగా ఎలా ఉండగలుగుతున్నారు?''

''ఈ కాలం పిల్లలు కనుకనే వాళ్ళపై నాకు నమ్మకం ఉంది. ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకుంటాం అంటే అక్షింతలు వేసి ఆశీర్వదించుదాం. అలాటిదేం లేకపోతే మన స్థితిగతులకి తగిన సంబంధం దొరికేవరకూ వెతుకుదాం. ఏదైనా మన చేతుల్లో ఏముంది? అంతా భగవంతుడి దయ'' అంటూ గాలిలోకి దండం పెట్టి కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నారాయన.

అతని ఆంతర్యమథనం అర్థంకాని ఆవిడ మౌనంగా చూస్తూ ఉండిపోయింది.

★

